


ధ్రువీకరణ పత్రాలతో ఉపాధి శిక్షణ పొందిన విద్యార్థినులు

# ధ్రువీకరణ పత్రాల అందజేత

**రాయికల్ పట్టణం, న్యూస్‌టుడే:** జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని చిన్నజీయరు ట్రస్ట్ భవనంలో టైలరింగ్‌లో శిక్షణ పొందిన పలువురు విద్యార్థినులకు నిర్వాహకులు శుక్రవారం ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. రాయితీతో కుట్టు మిషన్లను అందజేశారు. ఉచిత ఉపాధి శిక్షణను వినియోగించుకొని విద్యార్థులు, మహిళలు స్వయం ఉపాధి పొందాలని ట్రస్ట్ ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జీఎంఆర్ ప్రతినిధులు దుర్గాప్రసాద్, రమేష్, జీయర్ ట్రస్ట్ ప్రతినిధి రాజు, ప్రతిమ ఫౌండేషన్ మేనేజర్ గీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.